
# గిరిజన రైతులను దళారుల నుండి కాపాడండి

డీఎంఓ అలీమ్ కు వినతిపత్రం అందజేత

3



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 09 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చింతకాని



## విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

3



## మధిర పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా :భట్టి విక్రమార్క

**మున్సిపల్ పరిధిలోనే అన్ని కాలనీల్లో వీధి దీపాలు వెలిగాలి**

4



## పేదలకు మంచి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

**మంత్రి పొంగులేటి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పేదలకు మంచి విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలుతీసుకుంటుందని, కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్యపై ఖర్చు చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామన్నపేటలో శుక్రవారం పర్యటించారు. రామన్నపేట ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8 నుండి 10 వ తరగతి చదువుతున్న బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి



మాట్లాడుతూ.... పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 8 నుంచి 10వ తరగతి వరకు దూర ప్రాంతం నుంచి వచ్చి చదువుకునే బాలికల ఇబ్బందిపై జిల్లా విద్య శాఖ అధికారి సమాచారం అందించడంతో బాలికలు ఇబ్బంది

## పలు శుభకార్యాలకు హాజరైన పువ్వాడ అజయ్

2



# ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)



మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు సుమారు 22 కోట్ల 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ముందుగా చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో నాగిలిగొండ నుండి కొండవనమాల వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగిలిగొండ నుండి గొల్లెనపాడు వరకు 7 కోట్ల 10 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేసారు. అలాగే జగన్నాధపురం లో వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి రేపల్లేవాడ వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగన్నాధపురం వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు, పందిళ్లపల్లిలో పందిళ్లపల్లి నుండి మత్కే పల్లి వరకు 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని, ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజల కోసం ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తన్నామని, చాలా రోజుల తర్వాత పేద విద్యార్థుల గురించి ఆలోచించి కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. ప్రతి నిమిషం చాలా విలువైందని, ఒక నిమిషం కూడా వృధా చేయకుండా ఉరుకులు, పరుగులతో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు.

**చిన్నారి లాత్రికకు అన్నప్రాసన చేసిన డిప్యూటీ సీఎం భట్టి**

చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో కామేపల్లి మండలం అడవిమద్దులపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన ఉపేందర్- పద్మ దంపతుల కుమార్తె లాత్వికకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నప్రాసన చేశారు. జగన్నాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఉపేందర్- పద్మ దంపతులు కలిసి తన కుమార్తెకు అన్నప్రాసన చేయాలని అభ్యర్థించగా వారి కోరికను మన్నించి చిన్నారి లాత్వికకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నప్రాసన చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా అన్నప్రాసన పొందిన చిన్నారి లాత్విక అదృష్టవంతురాలని ఆలయ పండితులు పేర్కొనగా, తమ జీవితంలో ఈ రోజు మర్చిపోలేనిదని ఆ చిన్నారి తల్లిదండ్రులు వాపోయారు. దీనికి ముందు స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు. పూర్ణకుంభంతో పండితులు స్వాగతం పలికి స్వామివారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు ఆర్డీఓ.ఎల్.రాజేందర్ గౌడ్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ఆర్ డబ్ల్యూ.ఎస్. అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

(మొదటిపేజీ తరువాయి..)



పడకూడదనే ఉద్దేశంతో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందించే సైకిళ్లతో ఈ కార్యక్రమం చివరి దశకు చేరుకు ందని, నేడు 62 సైకిల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పాఠశాలకు అవసరమైన కంప్యూట ర్ ట్యూటర్ ను నియమించాలని, వేతనాల చెల్లింపుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రతి మండలంలో ఒక మోడల్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పాఠశాలలకు అవసరమైన ప్రతిపాదనలు అందిస్తే తన పరిధిలో వీలైనంతవరకు సహకారం అందజే యడం జరుగుతుందని అన్నారు. పాఠశాలకు అవసరమైన అదనపు తరగతుల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి త్వరలో నిధులు విడుదల చేస్తామని అన్నారు. ప్రస్తుతం 380 ఉన్న విద్యార్థుల సంఖ్య భవిష్యత్తులో 500 చేరితే పాఠశాలకు ఏమి కావాల్సి వచ్చినా చేసి పెడతా నని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు మంచి విద్య చదవాలనేదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అందించేందుకు ప్రభు త్వం నిధులు కేటాయించి ఖర్చు చేస్తుందని అన్నారు. నేలకొండపల్లి మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలలో తక్కువ విద్యార్థులు ఉండడం గమనించానని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని మంత్రి జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య పట్ల విశ్వాసం కల్పిస్తేనే మన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, సమ్మర్ హాలిడేలలో టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే లా చూడాలని, పిల్లలకు అవసరమైన వసతులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గ్రౌండ్ లెవెలింగ్ చేయించి చర్యలు తీసుకుంటామని అన్నారు. తల్లిదండ్రులు చాలా కష్టాలు పడి మనల్ని చదివిస్తారని, మన గురువులు, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతూ విద్యార్థులు చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని బాగా స్థిరపడాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన డీఎంహెచ్ ఓ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

డిప్యుటీ సీఎం భట్టివిక్రమార్కమల్లుని మర్యాదపూర్వకంగా కలిసిన డీఎంహెచ్ ఓ కళావతి బాయ్. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గంలో ఉపకేంద్రాలు, ఆసుపత్రుల పైన జిల్లా కలెక్టర్ మిజమ్ముల్ ఖాన్ తో కలసి రివ్యూ నిర్వహించారు.



## పలు శుభకార్యాలకు హాజరైన పువ్వాడ అజయ్





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం బోనకల్ రోడ్ లక్ష్మి గార్డెన్స్ నందు సరిపూడి మురళీధర్ కుమారుడు మణికంఠ విజయ్ వెడ్స్ సాయినంద వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. బోనకల్ రోడ్ శాంతి నగర్ నందు అడ్వకేట్ ఉబ్బలపల్లి నిరోషా లా-పామ్ కార్యాల యాన్ని ప్రారంభించారు. ఎస్.ఆర్ గార్డెన్ నందు సుంకర నరసింహరావు కుమార్తె కిరణ్మయి వివాహా నికి హాజరై వదువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, పల్లా రోస్ లీనా,నాగండ్ల కోటేశ్వరరావు, లీగల్ సెల్ కొత్త వెంకటేశ్వర రావు, తిరుమల రావు, దిలీప్, మేకల సుగుణరావు, పల్లా రాజశేఖర్, ప్రచార కార్యదర్శి షకీనా, నరసింహా రావు, షేక్ ఉస్మాన్, దయాకర్, మున్నా,చంటి, కిషోర్,ప్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సమావేశాన్ని జయప్రదం చేయాలి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఉదయం 10 గంటల నుండి5 గంటల వరకు సమావేశం.... ఈనెల 10వ తేదీన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కొణిజర్ల మండల సమావేశం మండల కేంద్రమైన కొనిజర్ల లోని రామా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు తోపాటు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు,అనంతారపు వెంకటాచారి మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# గిరిజన రైతులను దళారుల నుండి కాపాడండి

## డీఎంఓ అలీమ్ కు వినతిపత్రం అందజేత

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా పరిధిలో వున్న ఏజెన్సీ మండలాలు మరియు షెడ్యూల్డ్ ప్రాంతం పీసా చట్టం అమలులో వున్నది, ఐదు ఎకరాల నుండి పది ఎకరాల విస్తీర్ణంలో ప్రత్తి కొనుగోలు తాత్కాలిక కేంద్రంగా గిరిజనేతరులు సిండికేట్ ఏర్పాటుయై ఎలాంటి అర్హత ప్రమాణాలు లేనప్పటికీ చట్టానికి వ్యతిరేకంగా తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. చుట్టూ ప్రక్కల గ్రామాలూ ఏజెన్సీ ప్రాంతాల గిరిజన రైతు వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక లాభాలను ఆర్జిస్తున్నారు. దళారీ వ్యవస్థ పై పీసా యాక్టు చట్ట ప్రకారము శాఖపరమైన చర్యలు గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సి.సి.ఐ. కేంద్రంగా ఏర్పాటు చేసి రైతు నుండి కింటా పత్తి ధర రూ.13000/-కు కొనుగోలు చేయాలి. ఖమ్మం జిల్లా మండలాలలో ఏన్మార్ మార్కెట్ యార్డు పరిధిలో జూలూరుపాడు మండల కేంద్రంగా ప్రత్తి కొనుగోలు తాత్కాలిక కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నారు. గిరిజనేతరులు దళారీ వ్యవస్థ గా మారి సిండికేట్ గా ఏర్పాటు అయ్యారు. చుట్టూ ప్రక్కల మండలాల గ్రామాల పత్తి కౌంటర్ లు ఏర్పాటు చేసుకొని ఇంటి ఇంటికి పోయి అమాయక రైతుల దగ్గర నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ ఒక బస్తా నుండి తారం 5 కేజీలు తీస్తూ మరియు వెయిట్



బ్రిడ్జి కాటాలో యజమానితో ఒప్పందం కుదుర్చుకున్న దళారుల సిండికేట్ వెయిట్ బ్రిడ్జి సెట్టింగ్స్ చేస్తూ అధిక బరువును తక్కువగా చూపి ప్రత్తిని కొనుగోలు చేస్తున్నారు . దీని వల్ల రైతులు నష్టం అయి చాలా మంది రైతులు ఆత్మహత్యలు జరిగిన ఘటనలు కూడా వున్నాయి . వ్యవసాయ మార్కెటింగ్ శాఖ 2024-25 సం!! కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఆదేశాల మేరకు కొనుగోలు రేటు ప్రత్తి (పొడుగు రకం పింజా) రూ.7521/- ప్రత్తి మధ్య రకం పింజ రూ.7121/- నిర్ణయించారు . కాని ప్రత్తి కొనుగోలుగా జూలూరుపాడు మండలం కేంద్రంగా దళారీ వ్యవస్థ సిండికేట్ గా ఏర్పాటై ప్రభుత్వం ప్రకటించిన ధరకు కాకుండా తక్కువ ధరకు కొనుగోలు చేసి తాత్కాలిక కేంద్రంగా అనుమతి లేనప్పటికీ కొనసాగించడంలో అంతర్యమేమిటి . తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చట్టం 1966 సెక్షన్ 7 (1-%ూ%) ప్రకారం గిరిజనేతరులు లైసెన్స్ పొంది వుంటే ఏజెన్సీ ప్రాంతంలో వర్తించదు . ఏజన్సీ చట్టాలైన 1996 పీసా చట్టం ప్రకారం గిరిజనేతరులకు లైసెన్స్ పొందే అర్హత లేదని చట్టం చెబుతుంది . ఏ వ్యాపారం చేయలన్న లైసెన్స్ పొందాలన్న గిరిజనులకు మాత్రమే వర్తిస్తుంది . భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్డ్ , ఆర్టికల్ 244 (1), భూ బదలాయింపు నిషేద చట్టం , 1/59 %తీ/ష% 1/70 చట్టం, పీసా చట్టం ప్రకారం కొనుగోలు %-% అమ్మకాలు గిరిజనులకు మాత్రమే వర్తిస్తుందని చట్టం చెబుతుంది . జూలూరుపాడు కేంద్రంగా ప్రత్తి కొనుగోలు చేస్తున్న గిరిజనేతరులు దళారీ వ్యవస్థ సిండికేట్ గా తయారై అమాయక గిరిజన రైతుల వద్ద తక్కువ ధరకు ప్రత్తి కొనుగోలు చేసి మోసం చేస్తున్న దళారీ వ్యవస్థ పై క్రిమినల్ పరమైన చర్యలు తీసుకోవాలి . సుజాతనగర్ మండలంలో రెండు తాత్కాలిక ప్రత్తి కొనుగోలు కేంద్రాన్నిఏర్పాటు చేసి , సిండికేట్ గా ఏర్పాటై ప్రత్తి కొనుగోలులో ఒక బస్తాకు 5 కేజీలతారం మరియు 5కేజీల తారం వెయిట్ బ్రిడ్జి లో అధిక భరువును తక్కువ బరువుగ చూపిస్తూ రైతులకు మోసం చేస్తున్న దళారీగా మారిన వారి పై శాఖపరమైన చర్యలు తీసుకోగలరు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీసీఐ (కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ) కేంద్రంగా ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కింటా పత్తి ధర రూ.13000/-కు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఎస్టీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ గూగుల్ రాజేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్, వైరా ఇంచార్జి నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

# విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు






**ఖమ్మం ఎడ్యుకేషన్,కెరటం న్యూస్**

స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎఫ్ఆర్ఇఎస్‌సిఓ-24 (ఫ్రెషర్స్ డే) వేడుకలు ఘనంగా నిర్వహిచటం జరిగింది. ఈ సందర్బంగా కళాశాల చైర్ పర్సన్ పారు పల్లి ఉషాకిరణ్ కుమార్ మరియు వైస్ చైర్ పర్సన్ పి.విజయలక్ష్మి మొదటి మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి చక్కటి క్రమశిక్షణను అలవరుచుకొని బాగా ఇష్టపడి చదివి బంగారు భవిష్యత్తును నిర్మిం చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. వి.చిన్నయ్య మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆయేషా తరుణం సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్. డి. శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్. ఫరీద్ బాబా, వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

## గూని నరేష్ కుమారుని పరామర్శించిన బీఆర్ఎస్ నేత పుల్లయ్య

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇటీవల లచ్చగూడెం రైతు గూని ప్రసాద్ మృతి కేసులో అరెస్ట్ అయిన గూని నరేష్ కుమారుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుం డటంతో చిన్నారిని పరామర్శించిన బీ. ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు పాల్గొన్నారు.



## ఆర్‌జెసి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

చైర్మన్ ఎస్ బీ ఐ టీ విద్యాసంస్థలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ పుష్పగుచ్చాలు ఇచ్చి చిత్రపటాని బహుమతిగా ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరింత సేవ చేయాలి భవిష్యత్తులో మరిన్ని పదవులు రావాలని శుభాకాంక్షలు తెలియజేసివారు యర్రా అప్పారావు పసుపులేటి వెంకటేశ్వర్లు మాటేటి రవి రాపర్తి రాజా పోతగాని రమణ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్జేసి కృష్ణ జన్మదిన వేడుకలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎస్.బి.ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలను శుక్రవారం ఖమ్మం లో ఘనంగా నిర్వహించారు.తొలుత కృష్ణ దంపతులు స్థానిక శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఆర్జేసి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం పలు పార్టీల నాయకులు,విద్యా సంస్థల యజమానులు,ప్రజా సంఘాల నాయకులు కృష్ణ నీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. లింగయ్య,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్,బిఆర్ ఎస్ నాయకులు యర్రా అప్పారావు, డి.రవినాయక్, బొజెడ్ల రాంమోహన్, ప్రవేట్ డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షులు మద్ది ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కిరణ్ ,మున్నూరుకాపు సంఘం నాయకులు మాటేటి రవి,పసుపులేటి వెంకట్,బిఆర్ఎస్ యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మధిర పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా :భట్టి విక్రమార్క

**మున్సిపల్ పరిధిలోనే అన్ని కాలనీల్లో వీధి దీపాలు వెలిగాలి**







**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :**
నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ అనే కాన్సెప్ట్ తో వినూత్న రీతిలో మధిర ను సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి. ఆ దిశగా అధికారులు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని డిప్యూటీ సీఎం ఆర్థిక ప్రణాళిక ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మధిర క్యాంపు కార్యాలయంలో మధిర మున్సిపల్ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణాన్ని పచ్చని చెట్ల నడుమ పరిశుభ్రమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో చూడాలని పచ్చని చెట్ల నడుమ ప్రజలు ఆనందంగా జీవించాలని ఆ దిశగా అధికారులు అడుగులు వేయాలన్నారు. ఈ నెల 14 నుండి నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ అనే కాన్సెప్ట్‌తో మధిర పట్టణాన్ని సుందరీ కరణంగా తీర్చిదిద్దేందుకు జరిగే కార్యక్రమంలో అధికారులు ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అది ప్రతి ఒక్కరి బాధ్యత, తమకు చెందిన ఖాళీ సలాలో పిచ్చి మొక్కలు తొలగించడం మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఖాళీ స్థలంలో కంప చెట్లు పెంచ వద్దని వాటికి బదులుగా ఆ స్థలాల్లో మొక్కలు నాటి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రైవేట్ ఖాళీ స్థలాలను శుభ్రం చేసే బాధ్యత యజమానులదే అని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తేనే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని దాంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అదేవిధంగా మధిర పట్టణంలోకి ప్రవేశించే ప్రజలకు పచ్చని గ్రీనరీతో ఆహ్వానం పలికే విధంగా ప్రధాన రహదారుల వెంబడి మధిర పట్టణంలో ప్రతి చోట పచ్చదనం ఉట్టిపడేలా పార్కులు ఏర్పాటు చేయాలని సాయంత్రం సమయాల్లో ఆ పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు పెద్దలు సేద తీరుతారన్నారు. మధిర రైల్వే బ్రిడ్జి నుంచి శివాలయం మీదుగా రాయపట్నం బ్రిడ్జి వరకు వైరా నదికి ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మధిర పట్టణాన్ని క్లీన్ గ్రీన్‌గా ఉంచడానికి అవసరమైన స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేయాలని, తడి పొడి చెత్త సేకరణకు ఇంటింటికి చెత్తడబ్బాలను పంపిణీ చేయాలని, పాత డంపింగ్ యార్డ్ కి వెళ్లే ఇంటర్నల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ తో పాటు మండల కేంద్రాల్లో పిచ్చి మొక్కలు తొలగించేందుకు ట్రీ కట్టర్ గ్రాస్ కట్టర్స్ కొనుగోలు చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. మధిర మున్సిపాలిటీలోని చెత్త సేకరించి వాహనాల మూమెంట్ తెలుసుకోవడానికి ఏర్పాటు చేసిన జిపిఆర్ఎస్ ట్రాకింగ్ ను కలెక్టర్ మొబైల్‌కు కనెక్ట్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మధిర మున్సిపాలిటీ కార్యాలయ నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో కనీసం వంద సంవత్సరాలు ఉండే విధంగా భవన నిర్మాణం ఉండాలన్నారు. మధిర పట్టణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచడం తో పాటు అక్కడ పచ్చదనం కూడా ఉండే విధంగా ఏర్పాటు చేయాలి అన్నారు. మధిర పట్టణంలో వరద ముంపు ప్రాంతాల్లో సాచిరేషన్ పద్ధతిలో సిసి రోడ్లు పునరుద్ధించాలని పేర్కొన్నారు. మధిర మున్సిపల్ పరిధిలో రోడ్ హద్దులు దాటి నిర్మాణాల జరిగితే వాటిని తొలగించే బాధ్యత మున్సిపల్ కమిషనర్ దే రాజకీయాలకు అతీతంగా మధిర మున్సిపాలిటీని అభివృది పథంలో నడిపించేందుకు,సుందరీకరణగా తీర్చిదిద్దే విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని అక్రమ కట్టడాలు కట్టిన, కట్టడానికి ప్రయత్నించిన వాటిని తొలగించేందుకు ఫుల్ పవర్స్ ను కమిషనర్‌కు ఉన్నాయని అటువంటి అక్రమ కట్టడాలను తొలగించకపోతే కమిషనర్ ను విధులను తొలగిస్తామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోనే అన్ని కాలనీల్లో వీధి దీపాలు వెలిగే విధంగా చూడాలని, నిత్యం పర్యవేక్షణ చేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో నూతన డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో దుమ్ముగూడెం వ్యవసాయ అధికారి నవీన్ కుమార్‌కి గాయాలు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 8 :** మూడు మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న నవీన్ కుమార్‌కి శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాద సంఘటన గురించి పూర్తి వివరాలలోకి వెళితే శుక్రవారం లక్ష్మీనగరం మండల అభివృద్ధి కార్యాలయంలో విధులు ముగించుకొని ఇది మూడో వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ తన తోటి సిబ్బందితో కలిసి ఆటోపై భద్రాచలం వెళ్తున్నారు ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక ( మహీంద్రా ట్రాక్టర్ షోరూం ఎదురుగా ) వద్ద వీరు ప్రయాణిస్తున్న ఆటోకి కుక్క అడ్డు రావడంతో ఆటో డ్రైవర్ కుక్కను తప్పించబోయే ప్రయత్నం చేయగా ఆటో అదుపుతప్పి బోల్తా పడింది ఈ ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న తమ్ముడు వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ గాయాలవ్వగా .
ఆయనతోపాటు ఆటోలో ప్రయాణిస్తున్న ఏ ఈ ఓ హసీనా గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి లకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఇదే సమయంలో చర్ల పర్యటన ముగించుకుని భద్రాచలం వస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వాహనం ప్రమాదం జరిగిన ప్రాంత%శీ%లో చేరుకొని గాయాలతో బాధపడుతున్న దుమ్ముగూడెం వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ ని చూసి తన వాహనం దిగి వారి వద్దకు వెళ్లి వారికి తగిన గాయాలను పరిశీలించిన ఆయన హుటాహుటిన తన వాహనంలో వ్యవసాయ అధికారి నవీన్ కుమార్‌ని తానే దగ్గరుండ వాహనం ఎక్కించి హాస్పిటల్ కి తరలించి చికిత్స ఇప్పించారు. రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలైన దుమ్ముగూడెం వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ ని హుటాహుటిన హాస్పిటల్కు తరలించి చికిత్స అందేలా చేసి తన వృత్తి ధర్మాన్ని పాటించి మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యేని ఈ సందర్భంగా పలువురు ప్రశంసపించారు.

## డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు



**ఖమ్మం, కెరటం న్యూస్ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జెస్ మరియు కాస్మోటిక్ చార్జెస్ పెంచడంపై, శుక్రవారం తెలంగాణ వసతిగృహ సంక్షేమ అధికారుల ఫోరం (టి.హెచ్. డబ్ల్యు.ఓ .ఎస్) ఖమ్మం జిల్లా తరపున, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ని మధిరలోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, టి.హెచ్.డబ్ల్యు.ఓ .ఎస్. ఫోరమ్, ఖమ్మం జిల్లా తరపున ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ పెంచిన డైట్ చార్జెస్, కాస్మెటిక్ చార్జెస్ కి సంబంధించిన వివరాలు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సవివరంగా వివరించాలని, పెంపుకు సంబంధించిన ఫ్లెక్సీలు ప్రతి హాస్టల్లో ప్రదర్శించాలని, పౌష్టిక ఆహారంతో కూడిన కొత్త మెనూ పకడ్బందీగా అమలు చేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టి. హెచ్. డబ్ల్యు. ఓ. ఎస్., ఫోరమ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరి నాగేశ్వరరావు, కోశాధికారి కె.తిరుపతిరావు, మధిర లోకల్ హెచ్.డబ్ల్యు .ఓ .స్ ఈ.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, ఎస్.కె.సలీం, కె.శృతి పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలులో మొక్కు చెల్లించుకున్న చల్ల నవీన్



**పెనుగంచిప్రోలు టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**
ప్రజాబంధువు, చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య ఆరోగ్యంగా, తొందరగా జైలు నుంచి తిరిగి వస్తే పెనుగంచిప్రోలు గోపయ్య స్వామి సమేత తిరుపతమ్మ అమ్మవారికి 101 కొబ్బరికాయలు కొడతానని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘ కౌన్సిలర్ చల్ల నవీన్ మొక్కుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పెంట్యాల పుల్లయ్య గారితో కలిసి పెనుగంచిప్రోలు గోపయ్య స్వామి సమేత తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి మొక్కలు చెల్లించి,101 కొబ్బరికాయలు కొట్టిన చల్ల నవీన్ గారు మరియు ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి: టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

డీఎస్సీ –2024 ,హిందీ సబ్జెక్టు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌లో తప్పిదాలు జరిగాయని ఇద్దరు ప్రధానోపాధ్యాయులను అక్రమంగా సస్పెండ్ చేయడాన్ని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. వెరిఫికేషన్ అధికారులకు డీఎస్సీ నోటిఫికేషన్, ఏ పోస్ట్ కు ఏ అర్హతలు ఉండాలో తెలియజేస్తూ, సంబంధిత జీవోలు ఇచ్చి, గైడ్ లైన్స్ జారీ చేసి, ముందస్తుగా అవగాహన కల్పించి వెరిఫికేషన్ చేయించినట్లయితే తప్పులు దొర్లే అవకాశం ఉండదు. వెరిఫికేషన్ అధికారులు అభ్యర్థులు తెచ్చినవి ఒరిజినల్ సర్టిఫికెట్లా, కావా అనేవి మాత్రమే పరిశీలించారు. వెరిఫికేషన్ సమయంలో సందేహాలు వస్తే ఎప్పటికప్పుడు జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఏ పోస్టుకు ,ఏ అర్హతలు ఉండాలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విద్యాశాఖ అధికారులు స్పష్టం చేసి, పరిశీలించమని చెప్పాలి. లేదా వారే క్రాస్ వెరిఫికేషన్ చేసుకొని అర్హతలు లేని వారిని జాబితా నుండి తొలగించాలి. అవేవీ విద్యాశాఖ అధికారులు చేయలేదు. కావున విద్యాశాఖ అధికారుల తప్పును ప్రధానోపాధ్యాయులపై నెట్టి ప్రధానోపాధ్యాయులను బలిపశువులను చేయటం సమంజసం కాదని, అక్రమ సస్పెన్షన్ ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ జిల్లా విద్యాశాఖ అధికారిని, రీజనల్ జాయింట్ డైరెక్టర్ ని డిమాండ్ చేస్తున్నది.

## నాయి బ్రాహ్మణ ఎన్నికల బరిలో యలమందల జగదీష్...

- నా పూర్తి సహకారం ఉంటది..... మంత్రి పొంగులేటి



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నా సోదరుడు యలమందల జగదీష్ ను గెలిపించాలని యావత్ ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సోదరులకి సూచించిన.....మంత్రి పొంగులేటి. ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గా పోటీ చేయుచున్న యలమందల జగదీష్ శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ. పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగలేటిని వందమందితో కూడిన భారీ బైక్ ర్యాలీతో వెళ్లి మర్యాద పూర్వకం గా కలిసి తమరి ఆశీర్వాదం కావాలని కోరిన వెంటనే మంత్రి పొంగులేటి అభినందనలు తెలియజేస్తూ మీకు నా సహాయ సహకారాలు ఉంటాయి అని ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అనంతరం నా సోదరుడు యలమందల జగదీష్ ను గెలిపించాలని యావత్ ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సోదరులకి మంత్రి పొంగులేటి సూచించారు కార్యక్రమం లో ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు, గుండ్లపల్లి శ్రీనివాస్, నంద్యాల రాము, సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సంఘ సభ్యులు సురభి సందీప్, శ్రీ గాద శ్రీనివాస్, సింధూర నరసింహారావు, శ్రీరామ సైదులు, ఎలమందల కోటయ్య, జూలూరి హరీష్, ఎలమందల శ్రీను, గుండ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యాప్రధాత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు

- విద్యార్థుల సమక్షంలో యన్.బి.ఐ.టి., ఆర్.జె.సి. విద్యా సంస్థల అధినేత సంబురాలు





ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ ప్రతినిధి

అక్షరానికి అక్షర రూపం ఇచ్చిన ప్రముఖ విద్యావేత్త గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు శుక్రవారం యన్.బి.ఐ.టి కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో వేడుకగా నిర్వహించారు. ఖమ్మంలో విద్యా సంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంజనీరింగ్ విద్యను దగ్గర చేసి ఎందరి జీవితాలనో తీర్చి దిద్దారని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, అధ్యాపకులు కొనియాడారు. కేవలం విద్య మాత్రమే సామాన్యుల జీవితాలను మార్చగలదని నమ్మి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యాసంస్థలను ఏర్పాటు చేసారని కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. తన నమ్మకాన్ని ఏమాత్రం ఒమ్ము చేయకుండా తమ విద్యార్థులు వివిధ శాఖలలో, హోదాలలో స్థిర పడటం తనకు ఆనందాన్ని ఇస్తుందని వారు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ప్రయోజకులై ఉన్నత స్థాయిలో ఎదిగిన ప్రతి రోజు తన పుట్టిరోజేనని కృష్ణ అభిప్రాయ పడ్డారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ నేర్పించిన క్రమశిక్షణ మన భవిష్యత్తుకు ఒక దిక్సూచిలా ఉపయోగపడుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి తెలిపారు. క్రమశిక్షణ కలిగిన జీవితమే విలువైన జీవితమని వారు అభిప్రాయ పడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యనువ్యాపారంలా కాకుండా ఒక తపస్సు లా నిర్వహిస్తున్న కృష్ణను అందరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కష్టపడ్డ వారికి విజయం చేరువ అవుతుందనటానికి చైర్మన్ కృష్ణ ఒక ఉదాహరణ అని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, హెచ్.ఒ.డి.లు, డైరెక్టర్ల సమక్షంలో గుండాల కృష్ణ కేక్ కట్చేసి తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా మాజీ డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం తో పాటు కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్, గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస రావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా.యస్. శ్రీనివాసరావు, డా.జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు మాల మహానాడు నాయకుల పరామర్శ

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్



ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో వరపర్ల సామేలు అనే వ్యక్తి ఎస్సీ మాల కులమునకు చెందిన వారు. వారి ఇంటి ప్రక్కన ఉండబడినటువంటి వెలిగొండ విజయకుమార్ ఉపేందర్ ఉమా వేణు అనేవారు వీరి ఇంటి గోడ ప్రక్కన ఉండబడినటువంటి ఖాళీ స్థలమును కలుపుకొని గోడకు ఆనుకొని రేకులు వారు వాడుకొనే నీటిని వీరి ఇంటి గోడకుమళ్ళించి దౌర్జన్యంగ చేస్తూ రేకులు వేసుకున్నారు మా స్థలములో మీరెందుకు రేకులు వేశారు అని వరపర్ల సామేలు అడిగి ఆ రేకులను తొలగించగా పైన పేర్కొన్నబడినటు వంటి బీసీ గౌడ కులమునకు చెందిన వారు కర్రలతో కొట్టి కిందపడేసి అసభ్యకరంగా కులం పేరు తోటి బూతులు తిట్టుతూ దాడి చేయడం జరిగింది ఉమా అనే వ్యక్తి కారం తీసుకొని వచ్చి కళ్ళల్లో చల్లుటకు ప్రయత్నం చేసింది ఈ దాడిలో వరపర్ల సామేలు కాలు విరిగింది. మా తండ్రిని ఎందుకు కొడుతున్నారని కొడుకు అడ్డము పోగా రాళ్లతోటి కొడుకుని ఎక్కడబడితే అక్కడ గుద్దినారు దవడ పండ్లు ఇరిగి రక్తం కారింది .ఈ విధంగా రాజకీయ పలుకుబడితో ఎస్సీ మాల కులమునకు చెందినటువంటి వారిపై భౌతిక దాడి చేయడం సరైనది కాదని మాల మహనాడు ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. మాల మహానాడు సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రయ్య గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు నగర అధ్యక్షుడు తురక నాగేశ్వర రావు వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టువెంకటేశ్వర్లు ఏర్పుల లక్ష్మణ్ వారి ఇంటికి పోయి పరామర్శించి జరిగిన విషయాన్ని తెలుసుకొని ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు అనంతరం ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌కు పోయి సిఐని కలిసి విషయం వివరించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని చట్ట ప్రకారం నిందితులను శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలని తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై సిఐ సానుకూలంగా స్పందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 8 :** దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక శ్రీనివాసరావు (అబ్బులు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాణా సంచా పేల్చి కాంగ్రెస్ పార్టి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తెల్లం సీతమ్మ, నాయకులు కుంజా శ్రీనివాసరావు కుంజా శ్రీనివాసరావు దర్శి.సాంభశివరావు గద్దం. బాలాజీ కెల్లా. శేఖర్ శ్రీధర్ లంక. ప్రసాద్ కోడి. చంటి తెల్లం. హరికృష్ణ కొమ్ము. రంజిత్ తెల్లం. భీమరాజు పెద్ది రాజు తోట. రమేష్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచనేని వినీల్ ఆధ్వర్యంలో...**

తుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినిల్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నటరాజ స్వామి, శిరపు అప్పల రెడ్డి, గద్దం బాలాజీ, మీడియా & కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా,తెల్లం హరికృష్ణ,గుమ్మడి శ్రీను, కాగితాల శివ, నవీన్,తదితరులు పాల్గొన్నారు.